CAREERINDIA

Language Code : **18**

इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This booklet contains **20** Printed pages.

# SED-24-I

**प्रश्न-पत्र-I / PAPER-I**

**तेलुगू भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग-IV & V / PART-IV & V**

**मुख्य परीक्षा पुस्तिका संख्या / Main Test Booklet No.**

**मुख्य परीक्षा पुस्तिका कोड / Main Test Booklet Code**

# K

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगू में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें। / FOR INSTRUCTIONS IN TELUGU SEE PAGE 2 OF THIS BOOKLET.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगू** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं OMR उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **K**। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, OMR उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगू) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगू) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगू भाषा से संबंधित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगू के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## INSTRUCTIONS FOR CANDIDATES

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page/ marking responses in the OMR Answer Sheet.
5. The CODE for this Language Booklet is **K**. Make sure that the CODE printed on **Side-2** of the OMR Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language-I (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language-II (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) / Roll Number : in figures ____________________
: शब्दों में / in words ____________________

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ____________________ निरीक्षक के हस्ताक्षर : ____________________
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile Signature Stamp of
Centre Superintendent : ____________________

www.careerindia.com

CAREERINDIA

Language Code : **18**

# SED-24-I

ప్రశ్న పత్రం–I

తెలుగు భాష సప్లిమెంట్

భాగము IV మరియు V

పరీక్ష పుస్తక సంకేతం

**K**

**ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరపమని చెప్పే వరకు తెరపవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **K**. OMR జవాబు పత్రాలలో **సైడ్–2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   **భాగం–IV : భాష I – (తెలుగు)** (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   **భాగం–V : భాష II – (తెలుగు)** (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం–IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

www.careerindia.com

**అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV (Q.No. 91-120)**, if they have opted **TELUGU** as **Language-I** only.

→

www.careerindia.com

CAREERINDIA

**PART-IV**

**LANGUAGE-I**

**Telugu**

**అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింద ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

బ్రిటిష్ ఆంధ్ర ప్రాంతాలకు సంబంధించినంత వరకు 20వ శతాబ్ది తొలి దశాబ్దులు జాతీయోద్యమం ఉధృతమైన కాలం. ఆంధ్రోద్యమం, సంఘసంస్కరణోద్యమం, గ్రంథాలయోద్యమం అన్నీ వెనుకపట్టు పట్టి, సత్యాగ్రహాలూ సహాయనిరాకరణలూ ప్రధాన ఉద్యమంగా మారిన కాలం. సోవియట్ విప్లవ ప్రభావం క్రమంగా పరుచుకుంటున్న కాలం. ప్రపంచయుద్ధ పర్యవసానంగా ముంచుకు వచ్చిన ఆర్థిక మాంద్యం తెలుగు జీవితాలను కూడా తాకిన కాలం. ప్రపంచవ్యాప్తంగా రంగం మీదకి వస్తున్న కొత్త కొత్త రాజకీయ సిద్ధాంతాలు, పోరాటాలు, కళాసాహిత్య సిద్ధాంతాలు తెలుగు వారికి కూడా స్పర్శలోకి వస్తున్న కాలం. భాషా సాహిత్యాలకు సంబంధించి ఇది భావకవిత్వం నుంచి అభ్యుదయ కవిత్వానికి ప్రయాణించిన కాలం. వ్యావహారిక భాషా వాదం వచనరచనల వెల్లువ బలంతో విజేత అవుతున్న కాలం. కథ, నవల, వ్యాసం వికసించిన కాలం.

1919, మద్రాసు. కందుకూరి వీరేశలింగం మరణించిన సంవత్సరం. అస్తమయానికి కొన్ని రోజుల ముందు, 1919 మే 27వ తేదీ. మద్రాసులోని ఎగ్మూరులో కొమర్రాజు లక్ష్మణరావు ఇల్లు వేదవిలాస్. వీరేశలింగం పడకకుర్చీలో కూర్చుని స్వీయ చరిత్ర మూడో భాగం రాస్తున్నారు. అప్పటికి నలభై ఐదు పేజీలు రాశారు. ఆయన చేయి కొంచెం వణికేది. ఆఖరి పంక్తిని పూర్తి చేయలేకపోయారు. ఆ కాయితాలన్నిటిని దగ్గర ఉన్న అచంట లక్ష్మీపతికి ఇచ్చారు. కడసారి సందేశంగా ఒక చీటీ రాసి లక్ష్మీపతికి ఇచ్చారు. "నా జీవితంలో సాధించవల్సిన కార్యములింకెన్నో ఉన్నవి. అవి సాధించబడక పూర్వమే అసువులు వీడవల్సి వస్తున్నది. అయినా నా అనుచరులు, మిత్రులు, సంస్కారాభిలాషులు నా యీ మిగిలిన బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. అజ్ఞానంతో, అమాయకత్వంతో జీవిత సంస్కారం లేని ప్రజాసామాన్యానికి విద్య, విజ్ఞానం, సమానత్వం, సంస్కారం కలిగించడానికి కృషి చేయాలని కోరుతున్నాను" అని ఆ సందేశంలో ఉంది. (ఆచంట లక్ష్మీపతి, మా గురువుగారు, విరేశలింగ వర్ధంతి సంచిక, 1944:5)

వీరేశలింగం నిష్క్రమణతో యుగాంతం జరిగినా సంఘసంస్కరణోద్యమాల క్షీణత 1907 నుంచే ప్రారంభమైందని వి.రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ఆ తరువాత రాజకీయాలది పైచేయి అయిందని, ఆ కాలంలోనే బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశానికి రావడం, స్వదేశీ ఉద్యమం పుంజుకోవడం, సంస్కరణల కంటె రాజకీయ కార్యవాదుల మాట నెగ్గుతూ రావడం, ఇంతలో ఆంధ్రోద్యమం ముందుకు రావడం జరిగాయని ఆయన పేర్కొన్నారు. అయితే 1907 తరువాత కానీ, 1919 తరువాత కానీ సంఘసంస్కరణ అనేది అంతరించిపోయినట్లు కాదని రామకృష్ణ వ్యాఖ్యానించారు. "...సూర్యరశ్మి మొక్కల చేత గ్రహింపబడినట్లు అది కండ్లకు కనిపించకుండా, నిశ్శబ్దంగా బౌద్ధిక వాతావరణంలో భాగమైంది, తరువాతి తరాన్ని నిర్మించిన పదార్థమైందని" ఆయన అన్నారు. (ఆంధ్రదేశంలో సంస్కరణోద్యమాలు, 1986 : 136)

సంఘసంస్కరణలు తెర వెనుకకు పోగా, తెర ముందున్నవి ఆంధ్రోద్యమం, జాతీయోద్యమం. 1905లో జరిగిన బెంగాల్ విభజన దేశమంతటా భాషా జాతీయభావాలను ప్రేరేపించగా, 1911లో పట్టాభిషేకం కానుకగా ఐదో జార్జి బెంగాల్ విభజనను రద్దు చేయడమే కాకుండా, బంగ్లా భాష మాట్లాడే వారి కోసం బెంగాల్ రాష్ట్రాన్ని, హిందీ మాట్లాడే వారి కోసం బిహారు రాష్ట్రాన్ని, అస్సామీస్ భాషీయుల కోసం అస్సామ్ రాష్ట్రాన్ని ఏర్పరచారు. ఒకేసారి మూడు ఏకభాషా రాష్ట్రాలు ఏర్పాటు అయ్యేసరికి దాని ప్రభావం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న తెలుగు జిల్లాల మీద బాగా పడింది. అప్పటికే గవర్నర్ జనరల్ హార్డింజి భారతదేశంలో

www.careerindia.com

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు గురించి బ్రిటిష్ ప్రభుత్వానికి సిఫారసు చేశాడు. ఈ సిఫారసు, బెంగాల్ విభజనను రద్దుచేస్తూ, జార్జి చక్రవర్తి చేసిన ప్రకటనా కలిపి భాషాప్రయుక్త రాష్ట్రాలకు మేగ్నాకార్టా వంటివని చరిత్రకారులు రాశారు. [G.V.Subbarao, History of Andhra movement, (Andhra Region) Vol:1, 1982:89]

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ఇతర భాషీయులతో సమానావకాశాలు కల్పించాలనే ఆకాంక్ష నుంచి ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ఆవిర్భవించింది. 1895 నుంచి సైన్యంలోకి ఆంధ్రులను తీసుకోవడం మానేశారు. ఈ వివక్ష తెలుగు మాట్లాడే ముస్లిముల మీదా, క్రైస్తవుల మీదా లేదు. 1910 కంటె ముందు మద్రాసు ప్రొవిన్షియల్ మహాసభలు మద్రాసీలకు సైన్యంలో ప్రవేశం కల్పించాలని కోరుతూ ఉండేవి. 1910 తరువాత నుంచి తెలుగు పత్రికలు ఈ డిమాండ్‌ను ప్రచారం చేస్తూ వచ్చాయి. సైనిక సర్వీసుల్లోకి తెలుగు హిందువులను తీసుకోకపోవడం ఒక అవమానంగా అనిపించింది. ఈ సమయంలోనే 1910లో చిలుకూరి వీరభద్రరావు 'ఆంధ్రుల చరిత్రము' వచ్చింది. అది విజ్ఞాన చంద్రిక ప్రచురణ. అది ఆంధ్రుల వైభవ గతాన్ని చాటిచెప్పింది. సైనిక సర్వీసులలోనే కాకుండా విద్యా ఉద్యోగావకాశాల్లో కూడా తమిళులకు, తెలుగువారికి మధ్య ఉన్న వివక్షను ప్రశ్నించడం మొదలయింది. తెలుగువారి వికాసానికి అవసరమయిన రాజధాని నగరం లేకపోవడం ఒక లోటుగా కనిపించింది. ఆ సమయంలో జె.గురునాథం, ఉన్నవ లక్ష్మీనారాయణ, చల్లా శేషగిరిరావు, న్యాపతి నారాయణరావు, చట్టి నరసింగరావు, జి.సీతారామశాస్త్రి, ఎన్.వి.ఎన్. నరసింహారావు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మొదలయిన వారు తెలుగువారి వెనుకబాటుతనం గురించి, దాని నివారణ గురించి విరివిగా పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఈ నేపథ్యంలో 1913లో బాపట్లలో ప్రథమాంధ్ర మహాసభ జరిగింది. (ఈ సభకు తెలంగాణ నుంచి కూడా ప్రతినిధులు హాజరయ్యారని ఆంధ్రపత్రిక వారపత్రిక రాసింది.) అప్పటికి ఆంధ్రపత్రిక ఇంకా ఆంధ్రదేశానికి రాలేదు. కానీ కృష్ణాపత్రిక రంగంలో ఉన్నది. అది కాక, బొంబాయి నుంచి వచ్చే ఆంధ్రపత్రిక వారపత్రిక, బొంబాయి నుంచి వచ్చే శశిలేఖ, స్వదేశీ మిత్రన్, హిందూ నేషన్, ఇండియన్ పేట్రియాట్, గుంటూరు నుంచి వెలువడే దర్బార్, తెనాలి నుంచి వచ్చే ధర్మ ప్రకాశిక, వెంకటేశ పత్రిక, రాజమండ్రి నుంచి వచ్చే దేశమాత, ఆంధ్రకేసరి, ఇంకా ఆంధ్రవాణి, భరత మాత, రవి, హితకారిణి వంటి అనేక పత్రికలు ఆంధ్రోద్యమం ఆవిర్భావానికి కారణమయ్యాయి. దోహదం చేశాయి. ఇందుకు భిన్నంగా హైదరాబాద్ రాజ్య ఆంధ్రోద్యమం ఆవిర్భవించినప్పుడు తెలంగాణ నుంచి తెలుగు పత్రిక ఒక్కటి కూడా లేదని, ఇంగ్లీషు, ఉర్దూ పత్రికల్లో కూడా ఇటువంటి జాతీయ భావాలను సమర్థించే పత్రికలు లేవని తరువాతి అధ్యాయాల్లో గమనించవచ్చు.

అంతకు ముందే 1907–08లో బందరులో నిజాం రాజ్యానికీ, కోస్తా ఆంధ్ర ప్రాంతానికీ చెందిన తెలుగువారి సంయుక్త సమావేశం జరిగింది. 1912 మే నెలలో నిడదవోలులో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల రాజకీయ, సంస్కరణలు జరిపినపుడు గుంటూరు జిల్లా కార్యదర్శిగా హాజరయిన ఉన్నవ లక్ష్మీనారాయణ ప్రత్యేకాంధ్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు కానీ అది నెగ్గలేదు. ఆ సందర్భంలోనే తెలంగాణ కూడా చేరిన విశాలాంధ్రపటాన్ని జొన్నవిత్తుల గురునాథం అనే ఆయనతో కలసి ఉన్నవ రూపొందించాడు.

రెండో ఆంధ్ర మహాసభ బెజవాడలో 1914 మేలో జరిగింది. ఆ సంవత్సరమే ఆంధ్ర పత్రిక మద్రాసు తరలివచ్చింది. మూడో ఆంధ్ర మహాసభ 1915లో విశాఖపట్టణంలో జరిగింది. నాలుగో మహాసభ కాకినాడలో 1916లో జరిగింది. అయిదవది 1917లో నెల్లూరులో, ఆరవ మహాసభ 1918లో కడపలో జరిగాయి. 1917లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. 1919లో అనంతపురంలో ఏడవ మహాసభ, 1920లో ఎనిమిదో మహాసభ జరిగాయి. మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ నివేదిక విషయంపై ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ మహాసభ 1918లో గుంటూరులో జరిగింది. 1919లో గాంధీ మద్రాసు వచ్చారు. రౌలట్ సత్యాగ్రహంలో పాల్గొనమని టంగుటూరి ప్రకాశాన్ని కోరగా, ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 1916 నుంచి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర తీర్మానాన్ని మహాసభ ఆమోదిస్తూనే ఉంది. 1919 నుంచి దేశంలో రాజకీయ ఉద్యమం వేగం పుంజుకోవడం, 1921లో గాంధీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమం ప్రారంభం కావడంతో ఆంధ్రమహాసభ ఆంధ్ర గ్రంథాలయోద్యమాలు ప్రాముఖ్యాన్ని కోల్పోయాయి.

www.careerindia.com

ఈ మధ్య కాలంలో ఆంధ్రోద్యమంలో బ్రాహ్మణ, బ్రాహ్మణేతర తగాదాలు ఎన్నో జరిగాయి. 1915లో విజయవాడలో జరిగిన రెండో ఆంధ్ర మహాసభకు కందుకూరి వీరేశలింగం, చిలకమర్తి లక్ష్మీనరసింహం కూడా హాజరయ్యారు. ఆంధ్ర మహాసభలు తమ తీర్మానాల్లో సంఘసంస్కరణాంశాలు కూడా చేర్చుకునేవి. 1915లో బెజవాడ రామమోహన ధర్మ గ్రంథాలయ వార్షికోత్సవంలో రాయప్రోలు సుబ్బారావు 'ఆంధ్రాభిమాన పూరితమైన పద్యములను రచించి మనోజ్ఞము' గా చదివారు. ఈ సభకు హైదరాబాద్ రాజ్యానికి చెందిన పింగిలి వేంకట్రామా రెడ్డి అధ్యక్షులుగా వచ్చారు. ఈ సభ నాటికే రాయప్రోలు సుబ్బారావు 'స్నేహలత' వెలువడింది. 1911లో కొండా వెంకటప్పయ్య 'ఆంధ్రోద్యమము', 1913లో భోగరాజు పట్టాభిరామయ్య, కోపల్లె హనుమంతరావు కలిసి 'ఆంధ్రరాష్ట్రము' అన్న గ్రంథాలు రాశారు.

హైదరాబాద్, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రతినిధులతో 1906లో ఏర్పడిన విజ్ఞానచంద్రికా మండలికి అనుబంధంగా 1912లో విజ్ఞాన చంద్రికా పరిషత్తు అనే సంస్థను పెట్టి పరీక్షలు నిర్వహించారు. దీనికి గుంటూరు, బందరు, బెజవాడ, నరసాపురం, రాజమహేంద్రవరం, కాకినాడ, హైదరాబాద్‌లలో పరీక్ష కేంద్రాలు నెలకొల్పారు. ఈ పరిషత్తు పరీక్షాధికారులుగా కందుకూరి వీరేశలింగం, కట్టమంచి రామలింగారెడ్డి, వనప్పాకం శ్రీనివాసాచార్యులు మొదలైన ఉద్ధండులు వ్యవహరించారు. 1915 నుంచి కొమర్రాజు వేంకటలక్ష్మణరావు విజ్ఞానసర్వస్వము ప్రాజెక్టు ప్రారంభమైంది. అది అ, ఆ ల దగ్గరే ఆగిపోయినా 2000 పేజీలకు పైగా పుస్తక రూపంలో వెలువడింది. ఇంతలో కొమర్రాజు లక్ష్మణారావు 1923లో మరణించారు. ఆ తరువాత అయ్యదేవర కాళేశ్వరరావు ఆధ్వర్యంలో కొంతకాలం విజ్ఞానచంద్రిక కొనసాగింది. మునగాల రాజా నాయని వేంకటరంగారావు 1920 నాటికి రాజకీయాలకు దూరం అయ్యారు. లక్ష్మణరావు జీవించి ఉండగానే ఆయన విజ్ఞానచంద్రిక నుంచి తప్పుకున్నారు. 1920 గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కొండా వేంకటప్పయ్య, టంగుటూరి ప్రకాశం, అయ్యదేవర కాళేశ్వరరావు, ఉన్నవ లక్ష్మీనారాయణ, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మొదలైన వారు రాజకీయ, సంఘసంస్కార రంగంలో ఉన్నారు. అయినా అందరి మొగ్గూ రాజకీయాల మీదే ఉన్నది.

**91.** శశి లేఖ అనే పత్రిక ఎక్కడ నుండి వెలువడేది?

(1) రాజమండ్రి (2) గుంటూరు (3) తెనాలి (4) బొంబాయి

**92.** విజ్ఞాన సర్వస్వము ప్రాజెక్టు ఏ సంవత్సరంలో మొదలైంది ?

(1) 1912 (2) 1915 (3) 1920 (4) 1923

**93.** ఆంధ్రోద్యమము ఎవరి రచన ?

(1) కట్టమంచి రామలింగారెడ్డి (2) కొండా వెంకటప్పయ్య

(3) భోగరాజు పట్టాభిరామయ్య (4) కోపల్లె హనుమంతరావు

**94.** 1923లో మరణించిందెవరు?

(1) కొమర్రాజు లక్ష్మణరావు (2) వీరేశలింగం

(3) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య (4) గాడిచర్ల హరి సర్వోత్తమరావు

**95.** ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎప్పుడు ఏర్పడింది?

(1) 1921 (2) 1914 (3) 1915 (4) 1917

**96.** ఆంధ్రుల చరిత్రము రాసినవారు :

(1) న్యాపతి నారాయణరావు (2) వి.రామకృష్ణ

(3) జి.వి. సుబ్బారావు (4) చిలుకూరి వీరభద్ర రావు

**97.** ప్రథమాంధ్ర మహాసభ ఎక్కడ జరిగింది?

(1) విశాఖపట్టణం (2) బొంబాయి (3) మద్రాసు (4) బాపట్ల

www.careerindia.com

**98.** గాంధీ మద్రాసు వచ్చిన సంవత్సరం :
(1) 1919 (2) 1913 (3) 1907 (4) 1914

**99.** 'ఆంధ్రదేశంలో సంస్కరణోద్యమాలు' ఎవరి రచన ?
(1) ఉన్నవ లక్ష్మీనారాయణ (2) వీరేశలింగం (3) ఆచంట లక్ష్మీపతి (4) వి.రామకృష్ణ

**సూచన :** ఈ క్రింది పద్యభాగమును చదివి **100** నుండి **105** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

బిసరుహపత్రలగ్న జలబిందువు చాడ్పున సంగవర్జితో
ల్లసనమునన్ వసించితి నిలాపర! నీ మది నిట్టిదానిఁగాఁ
బొసఁగ నెఱుంగవైతి నను: బొంకగు టేర్పడియెన్ విముక్తి చొ
ప్పు సదయవృత్తి నీకు మునిపుంగవు చెప్పుట మాటలేటికిన్ ?

**100.** 'బిసరుహ పత్ర' మనగా –
(1) తులసి ఆకు (2) తమలపాకు (3) తామరపాకు (4) తాటియాకు

**101.** పద్యంలో గల ఛందస్సు –
(1) మత్తేభము (2) చంపకమాల (3) ఉత్పలమాల (4) శార్దూలము

**102.** పద్యంలో యతి ఏయే అక్షరాలకు చెల్లుతుంది ?
(1) 1–10 అక్షరాలు (2) 1–14 అక్షరాలు (3) 1–12 అక్షరాలు (4) 1–11 అక్షరాలు

**103.** పద్యపాదంలోని రెండవ గణము :
(1) తగణము (2) భగణము (3) రగణము (4) జగణము

**104.** పద్యంలో గల అలంకారము.
(1) నిదర్శనాలంకారము (2) ఉపమాలంకారము (3) రూపకాలంకారము (4) అర్థాంతరన్యాసాలంకారము

**105.** పద్యపాదాలలోని ఆఖరి గణము :
(1) I U U (2) U I U (3) I U I (4) U U I

**106.** కమ్మిన్ (CUMMINS) పరస్పర ఆధార సిద్ధాంతం ప్రకారం, ఈ క్రింది వాటిలో ఏవి ఒకదాని మీద వేరొకటి ఆధారపడి ఉంటాయి ?
(1) మొదటి మరియు ద్వితీయ భాషలో ప్రాథమిక పరస్పర వ్యక్తిగత నైపుణ్యాలు
(2) ద్వితీయ భాషలో అవగాహన ఉత్పాదన
(3) మొదటి మరియు ద్వితీయ భాషలోని జ్ఞాన గ్రహణ విద్యాత్మక కౌశలం
(4) ద్వితీయ భాషలో పఠనం, లేఖనం

**107.** ఈ క్రింది వాటిలో భాషలు, మాండలికాల గురించి భాషా శాస్త్రపరంగా ఏది సరైనది?
(1) భాషకు మాండలికానికి మధ్య సరిగా నిర్వచించబడిన భాషా విభిన్నత లేదు.
(2) భాషలకు లిఖిత సాహిత్యం ఉంటుంది, అయితే మాండలికాలు కేవలం మౌఖిక సంప్రదాయ మీద ఆధారపడి ఉంటాయి.
(3) భాషలు, మాండలికాలు భాషాశాస్త్రపరంగా విభిన్నం, అయితే భౌగోళికంగా ఒకటే.
(4) భాషలకు తమదైన లిపి వుంటుంది. మాండలికాలకు తమదైన లిపి ఉండదు.

**108.** వీర ఆరు నెలల పసిపాప. ఇప్పుడు తను అచ్చులు, హల్లులు కలిసి స్వరీకరణం చేస్తుంది. ఈ క్రింది వాటిలో దేనిని వాడటం ద్వారా ఆమె భావ ప్రసారం చేస్తోంది.

(1) భాషా భాషణం
(2) వర్ణములు (Phonemes)
(3) కేరింత పెట్టడం
(4) కూత

**109.** పఠన నైపుణ్యాలను అక్షరాలు, అక్షరమాల ద్వారా కాక పదాలు, కథలతో మొదలు పెట్టటాన్ని ఈ క్రింది వాటిలో ఏది సమర్థించదు?

(1) విడి అక్షరాలను బట్టీ పట్టటం పదాలను బట్టీ పట్టటం కంటే కష్టం.
(2) ప్రారంభ చదువరాలు చిన్న యూనిట్ల మీద కంటే పెద్ద యూనిట్ల మీద ఎక్కువ దృష్టి పెట్టగలరు.
(3) పదాలు, వాచకాలు అర్థవంతమైన సంబంధాలను సృష్టిస్తే అక్షరాలు అలా చేయటంలో విఫలమవుతాయి.
(4) పదాలు, వాచకాలు ఎక్కువ ఆసక్తికరంగా ఉంటాయి, అయితే అక్షరాలు అలా ఉండవు.

**110.** ఏది ఉత్పాదక అక్షరమాల –

(1) పఠితకు కొత్తగా ఉండే పదాలు
(2) మనం వినగానే గుర్తించే పదాలు
(3) లైన్లకు ఆవలగా మనం చదివినప్పుడు మనం గమనించే పదాలు
(4) మనం రాయటంలో మాట్లాడటంలో వాడే పదాలు

**111.** ఒక భాషా సమూహంలో 's' అనే అక్షరాన్ని విరుద్ధ సామాజిక–ఆర్థిక బృందాలకు చెందిన వాళ్ళు విభిన్నంగా ఉచ్ఛరించటం గమనించటం జరిగింది. ఇది ఇందుకు ఉదాహరణ –

(1) ఒక సామాజిక–మానసిక మార్పు గలది
(2) ఒక సామాజిక భాషా సంబంధ మార్పు గలది
(3) ఒక ఆచరణాత్మక మార్పు గలది
(4) ఒక సామాజిక సాంస్కృతిక మార్పు గలది

**112.** వాచక అవగాహన వ్యూహాల గురించి ఈ క్రింది వాటిలో సరికాని ప్రకటనను గుర్తించండి.

(1) స్కిమ్మింగ్, స్కానింగ్ రెండూ కూడా వాచకాన్ని వేగవంతంగా చూడటానికి సంబంధించినవి.
(2) స్కిమ్మింగ్ అనేది వేగంగా పఠన పరిశీలన చేస్తే, స్కానింగ్ అనేది నిర్దిష్ట వాస్తవాల కోసం చూసే పనిలో ఉంటుంది.
(3) స్కిమ్మింగ్ అనేది ఎక్కువగా వాచకాన్ని లోతుగా చదివే పనిలో వుంటే, స్కానింగ్ అనేది పైపైన చదవటంగా వుంటుంది.
(4) స్కిమ్మింగ్ అనేది ప్రధానంగా సమీక్షకు సరిపోతుంది. స్కానింగ్ ప్రత్యేక ప్రశ్నలకు సమాధానం ఇవ్వటంలో సహాయపడుతుంది.

**113.** మాతృభాష ఆధారిత బహుభాషావాదం దీన్ని ప్రచోదిస్తుంది –

(1) పిల్లలందరూ హిందీని తమ మొదటి భాషగా చదువుతారు.
(2) పిల్లలందరూ తమ పాఠశాల చదువుని మాతృభాష లేక ఇంటిభాషలో మొదలుపెడతారు.
(3) పిల్లలందరూ తమ పాఠశాల చదువుని రాష్ట్ర భాషతో మొదలుపెడతారు.
(4) పిల్లలందరూ తమ పాఠశాల చదువును ఇంగ్లీషు మాధ్యమంలో, ఇంటిభాషలో మొదలుపెడతారు.

www.careerindia.com

**114.** ఈ క్రింది వాటిలో ఏది భాషాసముపార్జన పరికరం చేత వివరించబడలేదు ?

(1) పిల్ల భాష అవుట్‌పుట్ ఇన్‌పుట్ కంటే ఎందుకని ఎక్కువగా ఉంటుంది

(2) పిల్లలు తమ మొదటి భాషను ఎలా నేర్చుకుంటారు

(3) 4–5 సంవత్సరాల తక్కువ వ్యవధిలో పిల్లలు భాషను ఎలా నేర్చుకోగలుగుతారు

(4) పిల్లలు అలంకారిక భాషను ఎలా నేర్చుకుంటారు

**115.** ఈ క్రింది వాటిలో ఏది ద్వితీయ భాషా బోధనకు సంబంధించిన వ్యాకరణ అనువాద పద్ధతి లక్షణం కాదు?

(1) భాష పని చేసే విధానం మీద కంటే రూపం మీద ఎక్కువ దృష్టి పెట్టటం

(2) మొదటి, ద్వితీయ భాషల వ్యాకరణ సూత్రాలు పోల్చటం

(3) ద్వితీయ భాష యొక్క వ్యాకరణ సూత్రాలను అభ్యసించటం, ఆచరించటం

(4) ద్వితీయ భాషలో నేరుగా భావప్రసారం చేయటం, ఆ తరువాత రెండు భాషల వ్యాకరణ సూత్రాలను పోల్చటం

**116.** పిల్లలు వస్తువులు, సంఘటనలు, దృగ్విషయాలు లాంటి వాళ్ల చుట్టూ ఉన్న వాటిని గురించి అడిగేందుకు భాషను ఉపయోగించటం మొదలుపెట్టినప్పుడు, భాషకు సంబంధించిన ఈ క్రింది వాటిలో ఒకదాన్ని మిగితా వాటి కంటే ఎక్కువగా ఉపయోగిస్తారు.

(1) అన్వేషణ పద్ధతి (2) ఊహాత్మక

(3) నియంత్రణాత్మక (4) సమాచార సంబంధి

**117.** ఒక ఉపాధ్యాయురాలు తాను ఇచ్చిన అనుభవ ఆధారిత ప్రశ్నకు తామిచ్చిన సమాధానం గురించి ఆలోచించమని అడుగుతుంది. ఆ సమాధానం రాసినప్పుడు వాళ్లు ఎలా, ఏమి ఆలోచిస్తున్నారో ఆలోచించమనటం ఇది ఒక ఉదాహరణ–

(1) మెటాసెమియోటిక్స్ (2) ద్వితీయ జ్ఞాన గ్రహణ

(3) రూపకం (4) మెటాలింగ్విజం

**118.** ఈ క్రింది క్రషెన్ (Krashen) సిద్ధాంతాలలో వైగాట్ స్కీ (Vygotsky) ZPDలాగ వుంటుంది.

(1) ప్రభావశీల ఫిల్టర్ సిద్ధాంతం (2) ఇన్‌పుట్ సిద్ధాంతం

(3) మానిటర్ సిద్ధాంతం (4) సహజక్రమ సిద్ధాంతం

**119.** ఈ క్రింది వాటిలో అవగాహనతో చదవటం అనే దానికి గుర్తుగా ఏది పరిగణించదు?

(1) అప్పటి వరకు చదివిన వాచకాన్ని మానసికంగా సంగ్రహపర్చటం

(2) విడి అక్షరాల మీద / అక్షరమాల మీద దృష్టి పెట్టటం

(3) ముందున్న విషయాన్ని వూహించటం

(4) సంఘటనలను బట్టి క్రమాన్ని రూపొందించటం, మూల్యాంకనం చేయటం

**120.** ఈ క్రింది వాటిలో మానవ భాషకు సంబంధించిన ఏ లక్షణం వల్ల మనుష్యులు తమ తక్షణ కాలం, స్థలంలో లేని వస్తువుల గురించి మాట్లాడగలుగుతారు?

(1) వివేచన శీలత (2) స్థానభ్రంశీకరణ

(3) తోచినట్లుగా (4) నిర్మాణ ఆధారం

www.careerindia.com

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V (Q.No. 121-150)**, if they have opted **TELUGU** as **Language-II** only.

www.careerindia.com

## PART-V
## LANGUAGE-II
## Telugu

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింద ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి **121** నుండి **128** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

తెలుగులో సంస్కృతం నుండి అనువదించబడ్డ రచనలే కాక బెంగాలీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల నుండి అనువదించబడిన రచనలు కూడా ఉన్నాయి. ఒక భాష నుండి మరొక భాషలోకి అనువదించేటపుడు అనువాదకులు సామాన్యంగా రెండు పద్ధతులు అవలంబిస్తారు. ఒకటి యధాతథానువాదం, రెండు మూలానికి కొద్ది మార్పులు చేసి అనువదించడం. వీటిలో మన రచయితలు మొదటి పద్ధతిని అనుకరించారని చెప్పుకోవచ్చు. మన దేశంలో నాటికా రచనకు దారి చూపినవారు బెంగాలీ నాటకకర్తలు. వీరిలో రవీంద్రనాథ్ ఠాగూర్, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, బంకించంద్ర ఛటర్జీ ముఖ్యులు. తెలుగు భాషలోకి ప్రప్రథమంగా బెంగాలీ ఏకాంకికలను అనువదించిన వారు వేంకట పార్వతీశ్వర కవులు. వీరు మొదట బంకించంద్రుని రచన 'పుష్పనాటకం' అనే పేర 1924లో అనువదించారు. తదుపరి కుందూరి ఈశ్వరదత్తు అనువదించిన రవీంద్రుని 'కాలరథం'. మొక్కపాటి నరసింహ శాస్త్రి అనువదించిన రవీంద్రుని 'సోమకుడు–ఋత్వికుడు' అనేవి ప్రచురింపబడ్డాయి. తదుపరి చాలాకాలం వరకు బెంగాలీ ఏకాంకికలు అనువాదం కాలేదు. తిరిగి 1943లో డా॥ బెజవాడ గోపాలరెడ్డి రవీంద్రుని రచనలను అనువదించారు. 1951లో అవి ప్రప్రథమంగా 'రవీంద్రుని ఆరు నాటికలు' అనే పేర ప్రచురింపబడ్డాయి. ఈ సంపుటంలో 'గాంధారి ఆవేదన', 'భాషా చందనము', 'సహగమనము', 'పతిత', 'నరకవాసము', 'కర్ణకుంతీ సంవాదము' అనే ఆరు రూపకాలున్నాయి. వీటిలో 'నరకవాసము' అనే దాన్ని 'సోమకుడు–ఋత్వికుడు' అనే పేర మొక్కపాటి నరసింహశాస్త్రి, రెంటాల గోపాలకృష్ణ అనువదించారు. డా॥ బెజవాడ గోపాలరెడ్డి తెలుగులోకి అనువదించేటప్పుడు వంగభాషా పలుకుబడిని తెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సంభాషణల్లో భావగాంభీర్యంతో ఒప్పే పదజాలాన్ని ప్రయోగించారు. శ్రీనివాస చక్రవర్తి కూడా 1961లో రవీంద్రుని ఒకానొక ఏకాంకికను 'నందిని' పేర అనువదించారు. మొత్తం మీద బెంగాలీ నుండి రవీంద్రుని ఏకాంకికలే ఎక్కువగా అనువదించబడ్డాయని చెప్పవచ్చు.

బెంగాలీ తరువాత దక్షిణ భాషా పుస్తక సంస్థ వారి ప్రోత్సాహంతో మన రచయితలు మలయాళ, కన్నడ, తమిళ భాషల నుండి అనువదించిన రచనల్ని గురించి చెప్పాల్సి ఉంది. ద్రావిడ భాషల్లో మొదట మలయాళ భాషలో కుట్టిపుజు కృష్ణపిళ్ళై సంకలనం చేసిన రూపకాలను తెలుగులో పుట్టపర్తి నారాయణాచార్యులు 'తీరని బాకీ' అనే సంపుటంగా ఆంధ్రీకరించారు. ఇందులో సి.జె.థామస్ రాసిన 'శాలోమీ', కుట్టి కృష్ణన్ 'తీరని బాకీ', తిక్కొడియన్ 'ఏకాదశి', చెరకాడ్ 'బాకీ', ఇరశ్శేరి గోవిందనాయర్ విశంకట సంబంధాలు, డిఫ్ 'స్వప్నమేఖల', ఎన్.కృష్ణపిళ్ళై 'బంధాలు', మలయట్టూర్ రామకృష్ణన్ 'తాజ్ మహల్' అనే రూపకాలున్నాయి. వీటిలో మొదటిది, చివరిది తప్ప మిగిలిన రూపకాలన్నీ నాటికలే. ఇవి మలయాళ నాటకరంగ ప్రగతిని సూచించేందుకు తోడ్పడుతాయి. పుట్టపర్తి నారాయణాచార్యులు వీటిని యధాతథంగా అనువదించారు. వీరు కవి పండితులైనందున కొన్ని సందర్భాల్లో గ్రాంథిక భాషా పదాలు ఉపయోగించడం తప్పనిసరయింది.

తెలుగులో మలయాళ రూపక అనువాదాల తరువాత కన్నడ రూపక అనువాదాలు వచ్చాయి. 1960 ఏప్రిల్‌లో శ్రీరంగ ఎన్. కస్తూరి కన్నడ భాషలో సంపుటీకరించిన రూపకాలు 'చెప్పుడు మాటలు' అనే పేర తిరుమల రామచంద్ర అనువదించారు.

www.careerindia.com

CAREERINDIA

ఈ సంపుటిలో శ్రీరంగ 'సంపద్ధర్మం', రాజేంద్ర 'జాతర', పర్వతవాణి 'వార్షికోత్సవం', ఎన్.కె. 'చెప్పుడు మాటలు', శ్రీ ఎన్. కస్తూరి 'అతిథి మర్యాద', 'క్షీరసాగరం', 'మా ఊరికి పశ్చిమాన' అనే రూపకాలున్నాయి. తెలుగు భాషలో వలెనే నాటిక కన్నడంలో కూడా నూతన ప్రక్రియ. కన్నడ రచనలు అనువదించేటపుడు తిరుమల రామచంద్ర శ్రీరంగ ఎన్. కస్తూరి రాసిన పీఠికను కూడా యథాతథంగా అనువదించారు. దీనివల్ల కన్నడ సాహిత్య ఏకాంకికల ఆవిర్భావం, వికాస పరిణామాలు తెలుస్తున్నవి. మొత్తం నాటికల్లో 'సంపద్ధర్మం' అనేది మాత్రం కొన్ని మార్పులతో రచితమైంది. సంభాషణలు మూలంలోని భావాలను వ్యక్తీకరించేవిగా ఉన్నాయి. సంభాషణల్లో పాత్రల సహజత్వం ఉట్టిపడే విధంగా రచించేందుకు తిరుమల రామచంద్ర ప్రయత్నించారు.

కన్నడ, తమిళ రచనలు దాదాపు ఏకకాలంలో తెలుగులో అనువదించబడ్డాయి. 1960 ఏప్రిల్‌లో తమిళంలో సా.సోమసుందరం సంకలనం చేసిన ప్రసిద్ధ తమిళ రూపకాలు 'నవనాటికలు' అనే పేర ప్రకటితమైనాయి. ఈ సంపుటిని శ్రీవాత్సవ అనువదించారు. ఇందులో 'సౌందర్య మోహనము', 'కడసారి పిల్లాడు (సోమసుందర్), ధర్మపరీక్ష (వీరబాహు), రేపు తప్పదు సార్, పుదుమైపితన్, పిల్లల మనసు (వలియప్ప), ఓటమి (ఎన్. సుబ్రహ్మణ్యం), అల్లుడుగారొచ్చారు అనే రూపకాలున్నాయి.

మలయాళ, కన్నడ, తమిళ భాషల నుండే కాక హిందీ నుండి అనూదితమైన ఒకటి రెండు ఏకాంకికలు కూడా ఉన్నాయి. బి.ఎన్. సూరి బీబీ ఫాతిమా (చతురసేన శాస్త్రి), శ్రీమన్నారాయణ ఆటంబాంబు (ఖాజా అహ్మద్ అబ్బాస్) గొల్లపూడి మరుతీరావు హిందీ కథ ఆధారంగా వ్రాసిన 'పగ' ఇత్యాదులు. ఇటీవలి కాలంలో (1980) నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా వారు, చంద్రగుప్త విద్యాలంకార్ సంపాదకత్వంలో ఆర్.శాంతసుందరి అనువదించిన పది హిందీ నాటికలని పుస్తకంగా ప్రచురించారు.

**121.** ప్రసిద్ధ తమిళ రూపకాలు సంకలనకర్త :

(1) సా. సోమసుందరం (2) వీరబాహు (3) పుదుమైపితన్ (4) వలియప్ప

**122.** 'తీరని బాకీ' ఆంధ్రీకరించిన సంపుటి ఎవరిది?

(1) కందుకూరి ఈశ్వరదత్తు (2) పుట్టపర్తి నారాయణాచార్యులు

(3) తిరుమల రామచంద్ర (4) బెజవాడ గోపాలరెడ్డి

**123.** 'చెప్పుడు మాటలు' అనువాదకులు.

(1) మొక్కపాటి నరసింహ శాస్త్రి (2) తిరుమల రామచంద్ర

(3) కందుకూరి ఈశ్వరదత్తు (4) బెజవాడ గోపాలరెడ్డి

**124.** 'ఏకాదశి' అనువాద కథకు మూల రచయిత :

(1) కుట్టి కృష్ణన్ (2) తీక్కొడియన్ (3) ఎస్.కృష్ణ పిళ్ళై (4) సి.జె.థామస్

**125.** 'తాజ్‌మహల్' మలయాళ రూపకం ఎవరిది?

(1) ఇరశ్శేరి గోవిందనాయర్ (2) కుట్టిపుజు కృష్ణ పిళ్ళై

(3) కుట్టి కృష్ణన్ (4) మలయాట్టర్ రామకృష్ణన్

www.careerindia.com

126. మలయాళ భాషా రూపకాలను సంకలనం చేసింది :

(1) మలయాట్టూర్ రామకృష్ణన్ (2) సి.జె. థామస్

(3) కుట్టిపుజు కృష్ణ పిళ్ళై (4) కుట్టి కృష్ణన్

127. బెంగాలీ ఏకాంకికలను వీరు అనువదించారు :

(1) బెజవాడ గోపాలరెడ్డి (2) వెంకట పార్వతీశ్వర కవులు

(3) కందుకూరి ఈశ్వరదత్తు (4) మొక్కపాటి నరసింహా శాస్త్రి

128. రవీంద్రుని ఆరు నాటికలు ఎవరు అనువదించారు ?

(1) శ్రీనివాస చక్రవర్తి (2) వెంకట పార్వతీశ్వర కవులు

(3) బెజవాడ గోపాలరెడ్డి (4) మొక్కపాటి నరసింహా శాస్త్రి

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి **129** నుండి **135** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

రష్యన్ శాస్త్రజ్ఞులలో, శరీర ధర్మశాస్త్రంపైన విశిష్టమైన కృషి చేసిన వారిలో ఎ. ఫిలోమఫిత్స్కి, వి. బాసొవ్, ఎన్. మిలొస్లావ్స్కి, ఎస్. ఒవ్స్యాన్నికొవ్, ఎ. కుల్యాబ్కొ, ఎస్. బొత్కిన్ ప్రముఖులు. వీరిలో కొందరు రక్తం, రక్త ప్రసరణ గురించి, మరి కొందరు జీర్ణక్రియ ప్రవృత్తి గురించి, ఇంకొందరు శ్వాసక్రియ, నాడీ వ్యవస్థల గురించి అధ్యయనం చేసి కొత్త విషయాలు కనుగొన్నారు. ఇ.సెచెనొవ్, ఇ. పావ్‌లొవ్‌లు శరీరధర్మ శాస్త్ర ప్రగతికి విశిష్ట సేవ చేశారు.

ఇ.సెచెనొవ్ (1829–1905) రష్యన్ శరీర ధర్మశాస్త్రానికి ఆద్యులు. శరీర ధర్మశాస్త్రం లోని అనేక విభాగాలలో ఆయన అత్యద్భుతమైన పరిశోధనలు చేసి కొత్త విషయాలను కనుగొన్నారు. కేంద్ర నాడీ వ్యవస్థలోని ప్రావరోధాలను గురించి తెలుసుకున్న తొలి మేధావి ఆయనే. రక్తంలోని భిన్న వాయువుల సమ్మేళనాన్ని గురించి అధ్యయనం చేసిన తొలి మేధావీ ఆయనే! కర్బనద్వియామ్లజని, మొదలైన వాటిని రవాణా చేసే హిమోగ్లోబిన్ పాత్రనూ, ప్రాముఖ్యతనూ వివరించిందీ ఆయనే! సెచెనొవ్ రచించిన 'మెదడు యొక్క ప్రతీకార చర్యలు' (ది రిఫ్లెక్సెస్ ఆఫ్ ది బ్రెయిన్) శరీరధర్మశాస్త్ర విజ్ఞానానికి ఎంతగానో ప్రోది చేసింది. ఈ గ్రంథం 1863లో ప్రచురింపబడింది. సెరిబ్రల్ (మెదడులో పై భాగం) చైతన్యమంతా ప్రతీకార చర్యలేనని, అందుచేత మానవ మస్తిష్కంలోకి ఆలోచనా విధానాలన్నీ శరీర ధర్మానుగుణంగానే వుంటాయనీ, మనం తెలుసుకోలేని (అతని శక్తి) కారణాలేమీ లేవనీ తెలియజేసిన తొలి రచన అది. జీవి బాహ్య పరిసరాల ఏకోన్ముఖత గురించి తెలియచేసిన తొలి మేధావుల్లో సెచెనొవ్ ఒకడు. ఆయన ఇలా వ్రాశారు : "బాహ్య పరిసరావరణం లేకుండా, మనుగడ సాగించే జీవి అసలు ఆలోచనకందదు. అందుచేత శాస్త్రీయంగా జీవిని నిర్వచించాలంటే పరిసరావరణాన్నీ, పరిస్థితుల్నీ పరిగణించాలి."

సెచెనొవ్ నేతృత్వంలో శరీరధర్మశాస్త్ర నిపుణుల అధ్యయన కేంద్రం వెలిసింది. ఎన్.వ్వెదెన్స్కి, ఎమ్.షత్యొర్నికొవ్, మరికొందరు ప్రసిద్ధ శరీరధర్మశాస్త్రజ్ఞులు ఆయన విద్యార్థులే.

ఇ.పావ్‌లొవ్ (1849–1936) 60 సంవత్సరాల జీవితాన్ని శరీరధర్మశాస్త్ర పరిశోధనల కోసం వెచ్చించిన మహనీయుడు, భౌతికవాది. వైద్యానికి, జీవశాస్త్రానికి గణనీయమైన సేవ చేశాడు.

పావ్‌లొవ్ యింకా యువకుడుగా వున్న కాలంలో అతడి దృక్పథాన్ని విప్లవ ప్రజాస్వామ్య వాదులైన ఎన్. చెర్నిషెవ్‌స్కీ, ఎన్. దొబ్రొల్యుబోవ్, డి. సిసరెవ్‌లు ప్రభావితం చేశారు. సెచెనొవ్ గ్రంథాలు, ముఖ్యంగా 'రిఫ్లెక్సెస్ ఆఫ్ ది బ్రెయిన్', ఆయనను ప్రభావితం చేయటమే కాక, జీవశాస్త్ర అవగాహనము ప్రసాదించాయి.

CAREERINDIA

సెచెనొవ్ లాగే పావ్‌లొవ్ కూడా జీవిని మొత్తంగానూ, అది పరిసరాలతో తాదాత్మ్యం చెందటాన్నీ ముఖ్యంగా గుర్తించి తన పరిశోధనలు కొనసాగించాడు. ఈ ప్రాతిపదికపైన వివిధ అవయవాల పని తీరును ఆయన పరిశీలించాడు. ఆ పరిశీలనలో అవయవాన్ని దేనికి దాన్నిగా కాక మిగితా శరీరావయాలన్నింటితోనూ దానికున్న సంబంధాన్ని దృష్టిలో పెట్టుకునీ, జీవి యొక్క బాహ్య పరిసరావరణాన్ని దృష్టిలో పెట్టుకునీ పరిశీలించాడు. పావ్‌లొవ్‌కి ముందు శరీరధర్మశాస్త్రజ్ఞులు శాస్త్ర పరిశోధనలకు విశ్లేషణాత్మకమైన పద్ధతులనే అనుసరించే వారు. జంతువులపై తరుణ ప్రయోగాల ఆధారంగా పరిశీలన జరిగేది. అంటే శస్త్ర చికిత్స చేసి, అవయవాన్ని వెంటనే పరిశీలించే వారు. తరుణ ప్రయోగాలకు ఒక ఉదాహరణ: ఒక ప్రాణి గుండె ఎలా పని చేస్తున్నదో తెలుసుకునేందుకు దాని ఛాతీని కోసి చూడటం.

జీవి యొక్క ఏకోన్ముఖ చైతన్యాన్ని దృష్టిలో పెట్టుకొని పావ్‌లొవ్ ఒక సంయోజనాత్మకమైన పద్ధతిని రూపొందించాడు. ఆయన దీర్ఘకాలిక ప్రయోగాలు చేస్తూ పరిశీలనలను కొనసాగించాడు. జంతువులపై జరిపే శస్త్రచికిత్సలను కాలక్రమేణా అమలు పరుస్తూ వాటిని కొన్ని నెలల పాటు, కొన్ని సందర్భాల్లో సంవత్సరాలుగా పరిశీలించే వాడు. అంతకాలమూ జంతువు ప్రాణంతోనే ఉండేది.

శరీర ధర్మశాస్త్రంలోని వివిధ విభాగాలకు సంబంధించి పావ్‌లొవ్ అతి ముఖ్యమైన ఆవిష్కరణలని ఎన్నో చేశాడు. రక్త ప్రసరణ, జీర్ణక్రియ, సెరిబ్రల్ అర్థ గోళాలకు సంబంధించి పావ్‌లొవ్ అతిముఖ్యమైన పరిశోధనలు చేశాడు. రక్త ప్రసరణ వ్యవస్థపై ఆయన చేసిన పరిశోధన గుండె – రక్త ప్రసరణ వ్యవస్థల నియంత్రణ సిద్ధాంతానికి మార్గదర్శకమైంది.

ఇరవై సంవత్సరాలు నిర్విరామంగా జీర్ణాశయాది అవయవాలపై ఆయన చేసిన పరిశోధన శరీర ధర్మశాస్త్రంలో జీర్ణక్రియ సిద్ధాంతంగా రూపొందింది.

జీర్ణవ్యవస్థ అవయవాల పనులన్నీ నాడీ వ్యవస్థ అదుపులోనే జరుగుతాయనీ, బాహ్య పరిసరావరణం లోని అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయనీ ఆయన ధృవపరిచాడు.

పావ్‌లొవ్ పరిశీలనలు సెచెనొవ్ అభిప్రాయాలను అత్యద్భుతంగా ధ్రువీకరించాయి. ప్రాణి యొక్క చేష్టల ప్రతివర్తన చర్య స్వభావం గురించి మొదట చెప్పింది సెచెనొవ్. దానినే పావ్‌లొవ్ పరిశోధనలు ధృవీకరించాయి. బాహ్య పరిసరావరణంలోని ప్రేరణలను నాడీ వ్యవస్థ అందుకుని, సంబంధిత అవయవాల కార్యనిర్వహణలో మార్పుల్ని తెస్తుంది. బాహ్య ప్రేరణలు నాడీ వ్యవస్థ ద్వారా వెళ్లి సృష్టించే ప్రతిస్పందనలనే 'రిఫ్లెక్సెస్' అంటారు. అవే ప్రతీకార చర్యలనీ, ప్రతివర్తనలనీ పిలవబడుతున్నాయి.

సెరిబ్రల్ కార్ టెక్స్ యొక్క విధులను గురించిన పావ్‌లొవ్ పరిశోధనకు విశిష్ట ప్రాముఖ్యత వున్నది. మానవుడి మేధో చైతన్యము సెరిబ్రల్ కార్ టెక్స్‌తో జరిగే శారీరక ధర్మాలననుసరించి వుంటాయని ఆయన పరిశోధనలు చూపించాయి. సెచెనొవ్, పావ్‌లొవ్‌లకు ముందు మానసిక (మేధో) చైతన్యం ఎలాంటిదో తెలియదు. అది తెలుసుకోలేనిది అని కూడా అనుకునే వారు. నియంత్రిత ప్రతీకార చర్యలే సెరిబ్రల్ కార్ టెక్స్ చైతన్యానికి కారణమని పావ్‌లొవ్ రుజువు చేశాకే, మన మానసిక చైతన్యానికి కారణభూతమైన సెరిబ్రల్ కార్ టెక్స్ ధర్మాలను అధ్యయనం చేసే అవకాశం కలిగింది.

కేంద్ర నాడీ వ్యవస్థ చైతన్య సిద్ధాంతాన్ని పావ్‌లొవ్ రూపొందించాడు. అత్యంత భౌతికమూ, ప్రయోజనాత్మకమూ అయిన ఈ సిద్ధాంతం, "ఆత్మ"ను గురించిన మతపరమైన ఊహాత్మక భావాల్ని వమ్ము చేసింది. అలాగే మానవులు తెలుసుకోలేరనే "ఆత్మగతి కర్మ"ను కూడా తిరస్కరించింది.

**129.** జీవి బాహ్యపరిసరాల ఏకోన్ముఖత గురించి తెలియపరిచినది.

(1) ఎ.కుల్యాబ్‌కొ (2) సెచెనొవ్ (3) ఎస్. బొత్‌కిన్ (4) వి.బాసొవ్

www.careerindia.com

CAREERINDIA

130. హిమోగ్లోబిన్ పాత్ర ప్రాముఖ్యాన్ని వివరించింది.

(1) ఎస్. బొత్కిన్ (2) ఇ. సెచెనొవ్ (3) పావ్‌లొవ్ (4) వి. బాసొవ్

131. కేంద్రనాడీ వ్యవస్థ చైతన్య సిద్ధాంత రూపకర్త.

(1) ఇ. సెచెనొవ్ (2) పావ్‌లొవ్ (3) ఎ. కుల్యాబ్‌కో (4) ఎస్. బొత్కిన్

132. మెదడు యొక్క ప్రతీకార చర్యలు ప్రచురింపబడిన సంవత్సరం :

(1) 1936 (2) 1863 (3) 1829 (4) 1849

133. శరీర ధర్మ శాస్త్ర ప్రగతికి విశిష్ట సేవ చేసినవారు :

(1) సెచెనొవ్ – ఇ. పావ్‌లొవ్

(2) ఎ. ఫిలొమఫిత్‌స్కి – వి. బాసొవ్

(3) ఎస్. మిలొస్లావ్‌స్కి – ఎస్. ఒవ్‌స్యాన్నికొవ్

(4) ఎ. కుల్యాబ్‌కో - ఎస్. బొత్కిన్

134. సెరిబ్రల్ కార్టెక్స్ విధులను గురించి పరిశోధన చేసింది :

(1) ఎ. కుల్యాబ్‌కొ (2) పావ్‌లొవ్ (3) వి. బాసొవ్ (4) ఎస్. బొత్కిన్

135. 'రిఫ్లెక్స్ ఆఫ్ ది బ్రెయిన్' గ్రంథకర్త.

(1) ఇ. పావ్‌లొవ్ (2) ఎస్. మిలొస్లావ్‌స్కి (3) సెచెనొవ్ (4) ఎస్. బొత్కిన్

136. పిల్లల సాహిత్యానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది కోరుకోదగినది కాదు?

(1) ఆకర్షణీయమైన బొమ్మలు

(2) జంతువుల పాత్రలు

(3) స్పష్టమైన నైతిక విలువలు

(4) పెద్ద సైజు ఫాంట్ మరియు సంచిత పదాలు

137. ప్రాథమిక పరస్పర భావప్రసార నైపుణ్యాలను ఇలా అంటారు.

(1) అంతర్భాష

(2) ఉన్నత స్థాయి భాషా నైపుణ్యాలు

(3) అమూర్త భాష

(4) రోజువారీ భావప్రసారంలో వాడే భాష

138. ఈ క్రింది వాటిలో ఏది కలుపుకుపోయే తరగతి గది సృష్టించటంలో సహాయకారి కాదు?

(1) కొంతమంది విద్యార్థులను తరగతి గదిలో పర్యవేక్షకులుగా వుంచటం

(2) సమవుజ్జీ సంవాదం మరియు ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ

(3) బృంద కార్యకలాపాలు ఇవ్వటం

(4) బహుళ భాషా పద్ధతి అవలంబించటం

www.careerindia.com

CAREERINDIA

**139.** ఈ క్రింది వాటిలో ఏది స్టిఫెన్ క్రాషన్ మానిటర్ సిద్ధాంతానికి సంబంధించి వాస్తవం కాదు?

(1) అభ్యాసకుడు సూత్రాలకు సంబంధించి తగిన జ్ఞానం వున్నప్పుడు మాత్రమే పర్యవేక్షించగలుగుతాడు.

(2) దాన్ని ద్వితీయ భాషా సముపార్జన సందర్భంలో వాడతారు.

(3) అది సముపార్జన, అభ్యసనంల మధ్య సంబంధం మీద ఆధారపడి వుంటుంది.

(4) సముపార్జించినది నేర్చుకున్న దాన్ని పర్యవేక్షించటంలో సహకరిస్తుంది.

**140.** హిందీ మాట్లాడే వాళ్లకు ద్వితీయ భాషగా ఇంగ్లీషును బోధిస్తున్న ఉపాధ్యాయురాలు విద్యార్థులకు స్పష్టంగా నియమాలు చెప్పకుండా చిన్న చిన్న ఇంగ్లీషు సంభాషణలు చేసే అవకాశం కల్పిస్తుంది. ఆమె ఉదాహరణలిస్తే వాళ్లు తమ సంభాషణల్లో వాడతారు. క్రమంగా ఉపాధ్యాయురాలి సహాయంతో తమకు తాముగా సూత్రాలతో ముందుకు వస్తారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయురాలు అనుసరిస్తున్న పద్ధతి ఏది?

(1) ప్రత్యక్ష పద్ధతి
(2) వ్యాకరణ అనువాద పద్ధతి
(3) ఆడియో లింగ్వల్ పద్ధతి
(4) భావప్రసార పద్ధతి

**141.** ఈ క్రింది వాటిలో ఏది వాచక అవగాహనలో పదజాల అభివృద్ధిలో వ్యవహరించదు ?

(1) బొమ్మల నిఘంటువులు
(2) పద–మ్యాపులు
(3) అక్షరమాల చార్టులు
(4) విషయ మ్యాపులు

**142.** బహుళ భాషావాదాన్ని బహుళ సంస్కృతీవాదాన్ని ప్రచారం చేయటానికి అత్యంత ప్రాసంగికత కలిగిన కథలు ఏ ప్రక్రియకు సంబంధించినవి?

(1) పెద్ద కథలు (Lengthy Tale)
(2) జానపదగాథలు
(3) ఆత్మకథలు
(4) సైన్స్ ఫిక్షన్

**143.** భావ ప్రసార పద్ధతికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది లక్షణం కాదు?

(1) భావప్రసార సామర్థ్యాన్ని వృద్ధి చేసుకోవటం

(2) రూపం మీద, కార్యశీలత మీద ఎక్కువ దృష్టి పెట్టటం

(3) సందర్భానికి అనుగుణంగా వుండే భాష వాడకం

(4) స్పష్టంగా బోధించటానికి బదులుగా వ్యాకరణ సూత్రాలను కనుగొనటం

**144.** ఒక ప్రారంభ పాఠ్యకుడు వాచన విషయం, సాంస్కృతిక అంశాలు మొదలయిన వాటికి సంబంధించి ఒక వాచకపు అర్థం కోసం తన సాధారణ జ్ఞానాన్ని వాడటాన్ని ఏమంటారు?

(1) పైనుంచి క్రిందకు పద్ధతి
(2) క్రిందకు పద్ధతి
(3) టాప్ అప్ పద్ధతి
(4) క్రింది నుంచి పైకి పద్ధతి

www.careerindia.com

**145.** రెండు ప్రధాన మూల్యాంకనాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరైనది ?

(1) సంకలిత మూల్యాంకనం అభ్యసన దశకు ముందు తరువాత చేయబడుతుంది.

(2) రూపొందుతున్న మూల్యాంకనం అభ్యసన కార్యకలాపం మీద కంటే రూపం మీద ఎక్కువ దృష్టి పెడుతుంది.

(3) సంకలిత మూల్యాంకనం ఆ సంవత్సరంలో జరిగిన అన్ని మూల్యాంకన రూపాల మొత్తం రాశి

(4) రూపొందుతున్న మూల్యాంకనం అభ్యసన దశ అంతటా నిరంతరాయంగా వుంటుంది.

**146.** అభ్యసనలో ఖాళీలను చూసేందుకు తప్పుల విశ్లేషణ అవసరం. ఎందుకంటే –

(1) తప్పులు భావన అభివృద్ధిని, ప్రేరణను చూపిస్తాయి.

(2) ఎక్కువ తప్పులు అభ్యాసకులు ఉదాసీనత వల్ల జరుగుతాయి.

(3) తప్పులనేవి అభ్యాసకుల మనస్సులోనికి చూడటానికి, వాళ్ళ అభ్యసన దశ తెలుసుకోవటానికి కిటికీ

(4) అభ్యాసకుల అవగాహనలో లోపాన్ని తప్పులు తెలియజేస్తాయి.

**147.** మూల్యాంకనం గురించి ఈ క్రింది వాటిలో ఏది సరి కాదు?

(1) అది కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే చేయగలిగింది.

(2) అది విద్యార్థి యొక్క పురోభివృద్ధి గురించి సమగ్ర దృక్పథాన్ని ఇస్తుంది.

(3) అది విద్యార్థి యొక్క ప్రదర్శనకు సంబంధించిన నిర్దిష్ట సాక్ష్యాన్ని ఇస్తుంది.

(4) విద్యార్థి అభివృద్ధి వేగాన్ని మూల్యాంకనం చేయటంలో అది సహకరిస్తుంది.

**148.** ఏది ఉన్నతస్థాయి అభ్యసన రంగం కాదు?

(1) సైకోమోటార్ (2) జ్ఞాన గ్రహణ (cognitive)

(3) సాంఘిక–సాంస్కృతిక (4) ప్రభావశీల

**149.** రూపొందుతున్న మూల్యాంకనానికి ఈ క్రింది వాటిలో ఏది ఉదాహరణ కాదు?

(1) సెషన్ అంతటా ఉండే చిన్న పరీక్షలు, సమవుజ్జీ సమీక్షలకు సంబంధించిన మూల్యాంకన వ్యూహాలు.

(2) సెషన్ మొత్తంలో జరిగే మౌఖిక మరియు లిఖిత కార్యకలాపాలు, పాత్ర ప్రదర్శన (రోల్ ప్లే) మొదలయినవి.

(3) సెషన్ చివర్లో టరమ్ పేపర్

(4) ఒక కాలంలో విస్తరించి వుండే అవగాహన పరీక్షలు మరియు కొన్ని ఇతర కార్యకలాపాల సమ్మేళనం

**150.** ఈ క్రింది లక్షణం ఉన్న పిల్లలలో 'p' ని 'b' గా, 6ను 9గా చదవటం సాధారణంగా జరిగే తప్పు –

(1) డిస్లెక్సియా (2) నత్తి

(3) భాషా విస్మృతి (Aphasia) (4) అనోమియా (Anomia)

- o 0 o -

www.careerindia.com

SPACE FOR ROUGH WORK

www.careerindia.com

CAREERINDIA

**క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :**

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ–2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే **నలుపు/నీలి బాల్ పెన్నుతో** నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి OMR జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు OMR జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు OMR జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/OMR జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. OMR సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్–ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీనిని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి OMR జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టిలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టిలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. హాజరు పత్రంలో కేటాయించిన స్థలంలోనే పరీక్షార్థులు తమ ఎడమచేతి బొటన వేలు ముద్రను వేయాలి.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం మరియు OMR జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం OMR జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

www.careerindia.com

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस OMR उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक OMR उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं OMR उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं OMR उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/OMR उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना OMR उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने OMR उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और OMR उत्तर पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व OMR उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue / Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the OMR Answer Sheet is not folded. Do not make any stray marks on the OMR Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the OMR Answer Sheet.
4. Handle the Test Booklet and OMR Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and OMR Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/OMR Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their OMR Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the OMR Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and OMR Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the OMR Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***